ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

మహంకాళి ఆలయం వార్షికోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక,జూన్12: ఈసంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. గురువారం దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో మహంకాళి మాత దేవాలయ తృతీయ వార్షికోత్సవ పూజలో ఆయన పాల్గొన్నారు.అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 50 మంది బాధితులకు మంజూరైన రూ.14 లక్షల విలువైన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు.మాజీ జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కృష్ణ, ఆర్‌సీఆర్, యాదగిరి పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్12: మద్దూరు మండలం లద్నూర్ రైతువేదికలో వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల, జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో రానున్న రోజుల్లో వానకాలం సాగుకు రైతులను సమాయత్తం చేయడంతో పాటు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు గురువారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త శ్వేత మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెరుగుతుందన్నారు. శాస్త్రవేత్త ఉమారాణి మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాగునీటి ఆదా కోసం వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. ఏవో రామకృష్ణ, రామలింగేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో రమ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి

హుస్నాబాద్‌టౌన్, జూన్ 12: విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించాలని బీసీసంక్షేమం, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సూచించారు. హుస్నాబాద్ పట్టణంలోని కేజీబీవీలో కంప్యూటర్‌ల్యాబ్‌ను గురువారం విద్యార్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్‌లో మెళకువలు నేర్పించాలన్నారు. పాఠశాలకు తక్షణమే రంగులు వేయించాలని ఆయన కలెక్టర్ ఎం. మనుచౌదరికి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయమార్కెట్‌కమిటీచైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎంఈవో మనీలా, పాఠశాల ప్రత్యేకాధికారి మమత పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులు సీజ్ చేస్తాం: ఎంవీఐ

సిద్దిపేట టౌన్, జూన్ 12 : ఫిట్‌నెస్ చేయించుకోకుండా బడి బస్సులు నడిపితే సీజ్ చేస్తామని ఎంవీఐ శంకర్‌నారాయణ హెచ్చరించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో రవాణాశాఖ పరిధిలో గురువారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను తీసుకువెళ్తే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల బస్సులు నడిపితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఆయన సూచించారు. అంతకు ముందు వాహనాల డాక్యుమెంట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా కోలుకోవాలని పూజలు

గంగరేగు చెట్టుకు ముడుపు కడుతున్న ఏర్పుల మహేశ్, శ్రీధర్ తదితరులు

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో పూజలు చేసిన పల్లా అభిమానులు

చేర్యాల, జూన్ 12 : జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బీఆర్ఎస్వీ కొమురవెల్లి నాయకులు కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గంగరేగుచెట్టుకు ముడుపు కట్టి పూజలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకుడు ఏర్పుల మహేస్ మాట్లాడారు. నాయకులు కొండ శ్రీధర్, గౌటె రవి, గజ్జె వెంకటేశ్, ముక్క విరాట్‌బాబు, లింగంపల్లి అజయ్, మ్యాకల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లా అభిమానుల పూజలు

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పల్లా అభిమానులు బొంగరం జితేందర్‌రెడ్డి, రాళ్లబండి చందు, తాళ్లపల్లి రాజు, అంకని సురేందర్, మలిపెద్ది బాలింగం పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం సక్రమంగా అందించాలి

మిరుదొడ్డి, జూన్ 12 : ప్రభుత్వం సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సక్రమంగా అందించాలని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కోరారు. గురువారం తొగుట మండలం లింగపేటలో రేషన్ షాపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు నెలల బియ్యం అందించడంలో జాప్యం జరిగితే ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ అశోక్ పాల్గొన్నారు.

నేషనల్ సర్జన్స్ వీక్ సందర్భంగా వాకథాన్

వాకథాన్ నిర్వహిస్తున్న సురభి మెడికల్ కళాశాల వైద్యులు, విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, జూన్ 12 : నేషన్ సర్జన్స్ వీక్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా గురువారం సిద్దిపేట పట్టణంలో సురభి మెడికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో వైద్యులు, మెడికల్ సిబ్బంది వాకథాన్ నిర్వహించారు. ఇందులో భాగంగా సిద్దిపేట పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ రఫీ, సర్జరీ ప్రొఫెసర్ ఐలయ్య, ఐఎంఏ సిద్దిపేట సభ్యులు, ఇతర వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యు సదస్సులు

జగదేవపూర్, జూన్12: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యు సదస్సులు నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన రెవెన్యు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి భూ సమస్యలు ఉన్నా ఆయా గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యు సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీ

గాగిళ్లాపూర్‌లో మురుగునీటి కాల్వ వద్ద కలుషితమవుతున్న తాగునీరు

మద్దూరు(ధూళిమిట్ట),జూన్ 12 : అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ గ్రామస్తులకు శుద్ధ జలానికి బదులు అశుద్ధమైన జలం సరఫరా అవుతున్నది. పైపులైన్ లీకేజీతో తాగునీటిలో మురుగు నీరు చేరి కలుషితమవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో పలు చోట్ల పైపులైన్ లీకేజీలు అవుతున్నాయి. తాగునీటిలో మురుగునీరు చేరి నల్లాల ద్వారా ప్రజలకు అశుద్ధమైన జలం సరఫరా అవుతున్నది. ప్రధానంగా వల్లంపట్లకు వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న మురుగు కాల్వ వద్ద తాగునీటి పైపులైన్ లీకేజీ ఏర్పడింది. దీంతో కాల్వలోని మురుగు నీరంతా తాగునీటి పైపులైన్‌లో చేరుతుంది.కొన్నాళ్లుగా తాగునీరు కలుషితమవుతున్నా పట్టించుకున్న నాథుడు కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం ప్రారంభమవుతుండడంతో కలుషిత నీటి వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్ లీకేజీని సరిచేసి ప్రజలకు శుద్ధమైన తాగునీళ్లు అందజేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఇతరుల పట్ల ప్రేమ, దయ కలిగిఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, జూన్ 12 : ''ఇతరుల పట్ల ప్రేమ, దయ కలిగిఉండాలని, అందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది, దేశం బాగుంటుందని'' ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలో జరిగిన క్రిస్టియన్ పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరం కలిసి సమాజంలో మంచిని పెంచే విధంగా, ప్రేమను పంచే విధంగా ఆత్మీయతతో జీవించి కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేలా సమాజాన్ని ముందుకు నడిపించాలన్నారు. దైవ సేవకులుగా ఈ బాధ్యత మీ మీద ఉంటుందని, రాజకీయ నాయకులుగా ఈ బాధ్యత మా మీద ఉంటుందన్నారు. ఎవరైనా ద్వేషాన్ని పెంచే ప్రయత్నం చేస్తే ఆ ద్వేషాన్ని మనం తుంచే ప్రయత్నం చేయాలన్నారు. సమాజంలో అన్ని వర్గాలు, అన్ని మతాలు బాగుంటేనే సమాజం, దేశం బాగుంటుందన్నారు. సిద్దిపేటలో హిందువుల కోసం వేద భవనం, ముస్లింల కోసం హజ్‌హౌస్, క్రైస్తవుల కోసం క్రైస్తవ భవనం కట్టుకున్నామని తెలిపారు. కేసీఆర్ నిర్మించిన ఈ భవనాలు సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు.నంగునూరు, చిన్నకోడూరు మండలాలకు కూడా రెండు ఫ్రీజర్లు అందిస్తామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, ఆపద వచ్చినా తాను మీకు అండగా ఉంటానని తెలిపారు.

రక్తదానం.. ప్రాణదానం

సిద్దిపేట, జూన్ 12 : రక్తదానం.. ప్రాణదానమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా నంగునూర్ మండలం రాంపూర్‌లో 20 మంది యువత ముందుకొచ్చి రక్తదానం చేయడం పట్ల వారిని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.. రాంపూర్ యువతను అభినందిస్తూ గురువారం సిద్దిపేటలో వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

గజ్వేల్: జీడీఆర్ పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

దుబ్బాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో ప్రభుదాసు

మిరుదొడ్డి: కూడవెల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కూల్ డ్రింక్స్ అందజేసి ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయులు

కొమురవెల్లి: విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో రమేశ్

మోగిన బడిగంట

- జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభం
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేత

బైరాన్‌పల్లిలో విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలుకుతున్న ఎంఈవో మీనాంజనేయులు

కోహెడ: విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రేబర్తిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంపీడీవో రామ్మోహన్

సిద్దిపేటలో వర్షం కురుస్తున్న దృశ్యం, సిద్దిపేటలో బైక్ మీద పిల్లలను స్కూల్‌కి తీసుకువెళ్తున్న దృశ్యం

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటుతున్న సీడీపీవో రమాదేవి

చేర్యాల, జూన్ 12 : మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ చేర్యాల ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి సూచించారు.అంగన్‌వాడీ బడిబాటలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 11వ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి, తల్లులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కరివేపాకు, మునగాకు, బొప్పాయి, నిమ్మకాయ వంటి మొక్కలు నాటాలని కోరారు. గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పాలు, గుడ్డుతో కలిపి భోజనం చేయాలని కోరారు.రెండున్నర సంవత్సరాల నుంచి ఆరేండ్లలోపు పిల్లలను కచ్చితంగా అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు.కార్యక్రమంలో హెల్పర్ రాజమణి పాల్గొన్నారు.

అమ్మవార్లకు పోచంపల్లి పట్ట వస్త్రాలు

పోచంపల్లి పట్టువస్త్రాలు తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన మగ్గాన్ని ప్రారంభిస్తున్న ఆలయ ఈవో

చేర్యాల, జూన్ 12 : కొమురవెల్లి మల్లికార్జునస్వామితో పాటు అమ్మవార్లకు పట్ట వస్త్రాలు మల్లన్న ఆలయంలోనే తయారు చేసి మొక్కుల రూపంలో భక్తులు సమర్పించుకునేందుకు వీలుగా ఆలయంలో ప్రత్యేకంగా మగ్గాలను ఆలయ ఈవో అన్నపూర్ణ ఏర్పాటు చేయించారు.మల్యాల మధుసూదన్ సునీత దంపతులు మల్లికార్జునస్వామి వారికి పట్టదోతి, కండువా, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు పట్టు చీరలను అక్కడే నేచి సమర్పించుకుంటామని ఆలయంలో విజ్ఞప్తి చేయగా ఆలయ ఈవో మగ్గాలు ఏర్పాటు చేసి వారి మొక్క సమర్పించుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామివారితో పాటు అమ్మవార్లకు పోచంపల్లి పట్టు వస్త్రాలు అక్కడే తయారు చేసి సమర్పించుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, చిగిరి కొమురయ్య, అల్లం శ్రీనివాస్, పర్యవేక్షకులు, అర్చకులు, సిబ్బంది, ఎస్ఎస్. జయరాజ్ చేనేత బృందం పాల్గొన్నారు.

పొద్దుతిరుగుడు రైతులకు డబ్బులు చెల్లించాలి

గజ్వేల్, జూన్ 12: పొద్దు తిరుగుడు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు డబ్బులు రైతుల ఖాతాల్లో జమకాకపోవడం దురదృష్టకరమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతు తన పంట అమ్మి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు డబ్బులు జమ కాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, అహ్మద్, నిజాముద్దీన్, బ్యాగరి స్వామి పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, జూన్ 12: పొద్దు తిరుగుడు రైతులకు ప్రభుత్వం వెంటనే డబ్బులు చెల్లించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలల గడుస్తున్నా డబ్బులు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, రాజమ హేందర్‌రెడ్డి, ముక్కీస రాజిరెడ్డి, హన్మాండ్ల లక్ష్మారెడ్డి, మల్లేశం, నరేశ్, ఐలయ్య, బిగుళ్లమోహన్, ఎలశేఖర్‌బాబు, శంకర్ బాబు, తిరుపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి

సిద్దిపేట అర్బన్, జూన్ 12 : వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని మిట్టపల్లి కేజీబీవీ పాఠశాలను గురువారం రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతూ, చదువుల్లోనే కాకుండా క్రీడలు, పాఠ్యాంశం అనుబంధ అంశాలపై దృష్టి సారించాలన్నారు. మంత్రి వెంట కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

మంత్రి పొన్నం సుడిగాలి పర్యటన

అక్కన్నపేట, జూన్ 12: మండలంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రంలో సుమారు రూ. 3.50 కోట్లతో నిర్మించిన కేజీబీవీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని గోవర్ధనగిరిలో సింగపాక మల్లవ్వకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణం భూమి పూజలో మంత్రి పాల్గొన్నారు. మండలంలోని రేగొండలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, ముత్యాల సంజీవరెడ్డి, ఎంఈవో రంగనాయక్, మనీలా, ఆయా గ్రామాల నాయకులు,టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులే ముద్దు

గజ్వేల్, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచి పాఠశాలలను రక్షించుకుందామని డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. గురువారం మండల పరిధిలోని బెజుగామ పాఠశాలను ఆయన సందర్శించి మౌలిక వసతులను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. బడిబాటతో భవిష్యత్‌ను మార్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్12: కొడుకులు లేకపోవడంతో ఆ తల్లికి కూతురే తలకొరివి పెట్టి తల్లి రుణం తీర్చుకున్న ఘటన ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పులిగిల్ల లక్ష్మి(55) కొన్నాళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గురువారం మృతి చెందింది. మృతురాలికి భర్త రాజయ్య, కూతుళ్లు రాధిక, మౌనిక, శ్యామల ఉన్నారు. కాగా లక్ష్మికి మగ సంతానం లేకపోవడంతో చిన్న కూతురైన శ్యామల తల్లి అంత్యక్రియలు నిర్వహించింది. తల్లికి తలకొరివి పెట్టి కొడుకులు లేని లోటు తీర్చిన శ్యామలను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

యువత సన్మార్గంలో నడవాలి

సిద్దిపేట టౌన్, జూన్ 12 : యువత సన్మార్గంలో నడవాలని సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ అన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నివారణకు సర్కిల్ పరిధిలో గురువారం అనుమానాస్పద ప్రాంతాలను డాగ్‌స్కాడ్స్‌తో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మురుగుకాల్వల శుభ్రతపై నిర్లక్ష్యం వీడాలి

హుస్నాబాద్‌టౌన్, జూన్ 12: పట్టణంలోని మురుగు కాల్వలను శుభ్రంచేసే పనిపై అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తున్నదని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని పలువార్డులో చెత్తాచెదారం తొలిగింపు చేయని కాల్వలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగుకాల్వల్లో చెత్తాచెదారం నిండి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. బీఆర్ఎస్‌యూత్ పట్టణ అధ్యక్షుడు మేకల వికాస్‌యాదవ్, మాజీకౌన్సిలర్ ఇంద్రాల సారయ్య ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై సమీక్ష

సిద్దిపేట, జూన్12: ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, జిల్లాలో 6500 ఎకరాల్లో సాగు లక్ష్యం పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్‌ఫెడ్, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల, మార్కుక్, హుస్నాబాద్ ప్రాంతాల్లో కలెక్షన్ సెంటర్ల ఏర్పాటుకు స్థల సేకరణ కోసం అన్వేషిస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ఆయిల్‌పామ్ సాగుపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. పెద్ద భూస్వాములే కాకుండా చిన్న, సన్నకారు రైతులను కూడా ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి రాధిక, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, కార్యాలయ చిరునామా: ఇం.నెం.8-1-66, గ్రౌండ్ ఫ్లోర్, జనని కాంప్లెక్స్, హైదరాబాద్ రోడ్, సిద్దిపేట్-502103. అధీకృత అధికారి చిరునామా: 8-4-1, ఎల్ఐసి డివిజనల్ ఆఫీస్ ఎదురుగా, గణేష్ నగర్, కరీంనగర్-505001.

స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన 10.04.2025 తేదీనాటి ఉద్దేశిత అమ్మకం ప్రకటన యొక్క 30 రోజుల గడువు తర్వాత రూల్ 9(1) క్రింద ఇప్పుడు జారీచేయబడినది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే యాక్ట్ 54/2002లోని సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన విధంగా మీ యొక్క విడిపించుకొను హక్కును వినియోగించుటలో మీరు అందరూ విఫలమైనందున ఇ-వేలం అమ్మకం కొరకు ఈ నోటీస్ జారీచేయబడినది. రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు/ సహ-దరఖాస్తుదారులు/ సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయునది, మీకు 1) **మలకలపల్లి లక్ష్మణ్ తండ్రి సత్యనారాయణ**, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ రాజరాజేశ్వరి స్టోన్ క్రషర్), ఇం.నెం.1-1-27/366/2, ప్లాట్ నెం.301, కాకతీయ ఎన్‌క్లేవ్, వినాయక టింపుల్ ఎదురుగా, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ కోడ్-500062, (**రుణగ్రహీత**), 2) **మలకలపల్లి దీప్తి భర్త లక్ష్మణ్**, వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం.1-1-27/366/2, ప్లాట్ నెం.301, కాకతీయ ఎన్‌క్లేవ్, వినాయక టింపుల్ ఎదురుగా, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ కోడ్-500062, (**హామీదారు**), 3) **చెరుకూరి శ్రీకాంత్ తండ్రి